Balamitra

# బాలమిత్ర



# Podupu Kadhalu
# పొడుపు కథలు

బాలమిత్ర

# Podupu Kadhalu
# పొడుపు కథలు

ప్రచురణ :
సమత – ధాత్రి (మహిళలు, పిల్లల కోసం పనిచేస్తున్న వనరుల కేంద్రం )
ఏప్రిల్ 2010

సహకారం :
టాటా సోషల్ వెల్ఫేర్ ట్రస్టు, ముంబయి

కృతజ్ఞతలు :

ఈ పుస్తకం తీసుకురావడంలో సహకరించిన బాలమిత్ర టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులకు ఇరట సుజాతకు కృతజ్ఞతలు. రిసోర్సు పర్సన్ గానే కాకుండా అనువాదం, పుస్తకాన్ని తీర్చిదిద్దడంలో కృషి చేసిన కె. ప్రభావతి , ఇరటా సుజాతగార్లకి కృతజ్ఞతలు. కార్యక్రమ నిర్వహణలో భాగాస్వాములై కృషి చేసిన సంజీవిని, ఆదివాసీ మిత్ర, టెర్డ్స్, వెలుగు సంస్థలకు కృతజ్ఞతలు. ఆదివాసీ బాలల వికాసానికి ఇతోధికంగా దోహదపడిన ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహకారం అందించిన టాటా సోషల్ వెల్ఫేర్ ట్రస్టు, ముంబయి వారికి కృతజ్ఞతలు.

# సంప్రదాయ గిరిజన పొడుపు కథలు

**పరిచయం :**

మనదేశ తూర్పు కనుమలలో నివశిస్తున్న ఆదివాసీలు ఆచరిస్తున్న పద్ధతులు, రకరకాల సంప్రదాయాలు, సంస్కృతి తరతరాలు నుంచి వస్తున్నవి. అయితే ప్రస్తుత ఆర్థిక, సామాజిక మార్పులు, మారుతున్న జీవన విధానాల ప్రభావం వలన ఆదివాసీల సంస్కృతి రానురాను అంతరించి పోతుంది. ప్రస్తుత విద్యావిధానంలో ఇమిడి ఉన్న ఈతరం గిరిజనులు వారి సంస్కృతి, సంప్రదాయాల వెనుక ఉన్న అమోఘమైన విజ్ఞానాన్ని గుర్తించలేకపోతున్నారు.

"ధాత్రి రిసోర్స్ సెంటరు, బాలమిత్ర బడులు "సమత" స్వచ్ఛంద సేవా సంస్థ ఆదివాసీ విద్యాకార్యక్రమం. ఇది ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయ పద్ధతులలోని శాస్త్రీయ పరిజ్ఞానాన్ని, విద్య ద్వారా పటిష్టం చేయుటకు కృషి చేయుచున్నది. మేము సంప్రదాయ ఆచారాలు, చారిత్రాత్మక సంస్కృతి, శాస్త్రీయ విజ్ఞానాలలో ఏవైతే నశించిపోతున్నాయని అనుకుంటున్నామో వాటిని తరువాత తరాల వారికి అందించాలనే ఉద్ధేశ్యంతో ఆదివాసి బాలలు, యువత, పెద్దవారు, వారి పద్ధతులపై పరిశోధన చేస్తూ సేకరించిన విషయాలను పొందుపరుస్తున్నాము. ఆదివాసీ బాలలకు సంబంధించిన సాహిత్యాన్ని అభివృద్ధిపరిచాము. దీనిని అందరికీ అందజేయగలిగితే ఆదివాసీ బాలలే కాకుండా బయట ప్రపంచబాలలకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని మేము ఆశిస్తున్నాము.

ఆదివాసీలు సహజంగా కష్టజీవులు, పగలంతా కష్టపడి అడవి, పొలాలలో పని చేసుకుని ఇంటికి చేరిన తరువాత తమ కష్టాన్ని మరిచిపోవడానికి వివిధరకాల వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. అందులో పొడుపు కథలు ముఖ్యభూమికను పోషిస్తాయి. కుటుంబం లేదా గ్రామసమేతంగా ఒక దగ్గరకు చేరి పొడుపుకథలను ఒకరితో ఒకరు సరదాగా సంభాషించు కుంటారు. జట్లు జట్లుగా విడిపోయి ఒక జట్టు (పొడుపు) ప్రశ్నిస్తే, మరో జట్టు (విడుపు) జవాబు చెప్పాలి. అలా జవాబు చెప్పలేకపోతే వారు మరలా మరో పొడుపు కథ చెప్పాలి. ఇది చాలా సరదాగా, ఆసక్తిగా కొనసాగుతుంది. అలాగే ఆడ, మగ వేరు వేరు గుంపులుగా విడిపోయి ఎదురెదురుగా నుంచుని ఒక జట్టు ముందుకు నడుస్తూ పొడుపు కథ చెప్పి వెనుకకు వస్తారు. అవతల జట్టు దానికి జవాబు చెబుతూ ముందుకు వచ్చి, వెనుకకు వెళ్ళాలి. ఏ జట్టు పొడుపు కథకు సరియైన సమాధానం చెప్పలేదో, ఆ జట్టును వెటకారంగా ఆట పట్టిస్తారు. ఈ విధంగా సరదా సరదాగా

ఆటలాడుకుంటారు.

ఈ పొడుపు కథల ద్వారా వాళ్ళ కష్టాన్ని, బాధలను మరచిపోయి సరదాగా చెప్పకునే కొన్నింటిని మా బాలమిత్ర పిల్లలు సేకరించి ఈ పుస్తకరూపంలో పొందుపరచడం జరిగింది. ఈ సంప్రదాయ గిరిజన పొడుపు కథలు ముందు తరాలవారికి అందించుట, తరగతి గదుల్లో పిల్లలు ఈ పొడుపు కథల ద్వారా ఒకరితో ఒకరు సంభాషించుకొనుట ద్వారా ఊహ, ఆలోచనాశక్తిని పెంచే విధంగా ఈ పొడుపుకథలు ఉపయోగపడతాయనే నమ్మకంతో ఈ పుస్తకాన్ని ప్రచురిస్తున్నాము.


**పుస్తకాన్ని ఉపయోగించే పద్ధతి :**

ఈ పుస్తకంలో పొడుపు కథలకు జవాబులు నేరుగా వ్రాస్తే పిల్లలకు ఆసక్తి ఉండదని, వారి ఆసక్తి, ఆలోచనలు మరియు సృజనను పెంచాలనే ఉద్దేశ్యంతో జవాబులు బొమ్మలరూపంలో తికమకగా ఇచ్చాం. 4 ప్రశ్నలు (పొడుపుకథలు) వాసి, వాటి జవాబులు (విడుపు) బొమ్మలరూపంలో క్రమం మార్చి (తికమక) ఇవ్వడం జరిగింది. పిల్లలు ఒకరితో ఒకరు లేదా జట్లుగా కూడా పొడుపు విడుపుల ఆట ఆడవచ్చు. ప్రశ్నకు (పొడుపు) సంబంధించి జవాబు (విడుపు) బొమ్మను ఎంపిక చేసి జత చేయాలి. ఇంకా అర్థం కాని పరిస్థితిలో జవాబులు ఆఖరిపేజీలలో సంబంధిత పొడుపుకథ క్రమసంఖ్యను చూసినా జవాబు దొరుకును.

**గమనిక :** వీలైనంత వరకు ఆఖరిపేజీలలో జవాబులు చూడకుండా పొడుపు - విడుపులను చెప్పడానికి ప్రయత్నించగలిగితే పిల్లల్లో ఊహాశక్తిని పెంచవచ్చును.

# గిరిజన సాంప్రదాయ పొడుపు కథలు

1. గున్న చింత, బల్ల బొట్ట.
2. రికురికు పిట్ట, ఒకటే గెట్ట.
3. కంచం కంగ్‌మంటే రాజులు రైయ్‌మని దిగారు
4. నడుము సన్నన నాగబెత్తము తరిమి పొడిచింది పికిలి పిట్ట.










5. పొడుగు బుడ్డికి ఒకటే పన్ను

6. విడిస్తే పువ్వు ముడిస్తే మొగ్గ

7. ఎనిమిది కాళ్ళ ఎర్రయ్యకు తలా, తోక లేదు.

8. పది కళ్ళు, నాలుగు కొమ్ములు, మూడు తోకలు చెప్పండి చూద్దాం.










9. ఎక్కువైతే తంటా, తక్కువైతే తగువు.

10. అరచెయ్యంత పట్నం, అలికి ముగ్గు పెట్టలేము.

11. తల్లిని చంపి పిల్ల పెత్తనం చేసింది.

12. ఒక ఎద్దు వచ్చి పదహారు ఎద్దులను పొడిచి రెండు ఎద్దులైపోయింది.









13. తితికి తిమ్మడు, కొమ్మల తిమ్మడు, బోజి తింటాడు, బువ్వ వల్లడు.

14. గడంత సానికి ముంతంత కొప్పు.


15. గుజ్జి చెట్టుకు బల్ల బొట్ట

16. ఆకాశం అదురు, భూమి కుదురు









17. పారింది పారిపోతుంది, ఇంటింటికి వాటా వస్తుంది.

18. దిగుడు కొండలో చప్పటి గుడిసె


19. చీమల్లాగ సాగుతుంది. కాకుల్లాగ గుంపు కూడతాయి.

20. నువ్వు ఉండు నేను వెళతాను.











21. ఒక దుంబ్రి చీపురులో ఎర్రటి పిట్ట కూర్చుంది.

22. ఒంటి కొమ్ము గేదెకు కొమ్మును అంటితే ట్రోయ్ మంటుంది.


23. అంటి అంటి పారిపోతుంది.

24. పచ్చని భవంతిలో తెల్లని గదులు, ఆ గదుల్లో నల్లని రాజులు










25. మా తాత సంతకు వెళ్ళి జోడెద్దులు కొన్నాడు. ఏటిని చూసి దిగనంటే దిగనంటుంది.


26. కురచ బుడ్డి కుండలు మోస్తుంది.

27. పుట్టుక బంగారు పుట్టుక, బ్రతుకు రాచబ్రతుకు, కుట్టు సన్న కుట్టు, చివరకు పెంటపాలు

28. తొక్క లేని మద్ది మాను










29. మేడ మీద కోడి మెయ్యకుండా కొవ్వింది.


30. ఇంత గుంటకి గీర ఎక్కువ


31. పైన గరుకు కోస్తే కంపు, తింటే సొంపు

32. ఎడ్లు పడుకుంటే పగ్గాలు నేస్తాయి.









33. కన్ను కాని కన్ను, చూడచక్కని కన్ను అన్నీ కళ్ళున్నా చూడలేదు.

34. కాల్చిన పిట్ట కొమ్మెక్కింది

35. మెట్ట చుట్టూ మేక బుర్రకాయలు

36. గంత వెనుక గజం కొర్రు











37. నాలుగు స్థంభాలు నడవంగా, రెండు చేటలు చెరగంగా అబకా ఒకటి ఆడంగా, చక్కని దొరలు ఎక్కారు.


38. పంచ చుట్టూ పచిరిక పాములు

39. నల్ల కొండంతా చదురు కొని వస్తుంది.

40. బోడి కొండ దగ్గర బొమ్మలు ఆడుతున్నాయి.











41. దిగుడు కొండలో రెండు మొరపాకలు

42. ఎర్రటి బుడ్డికి ఏడు గొంతికలు


43. గీసిన కర్ర కేశారం వెళ్ళింది.

44. నరాలోడు సంతకు వెళితే, పొరలోడు ఇంటికి వచ్చాడు.










45. కడితే నడుస్తుంది. ఇప్పితే ఆగుతుంది

46. ఎర్రగా ఉన్నానని ఎగిరి పడుతుంది. క్రింద ఏముందో తెలుసుకోదు


47. రోజంతా కాలినా పిడికెడు బుగ్గి అవ్వదు

48. చిన్నవాడు పెద్దవాడ్ని ఏడిపించాడు.









49. చచ్చిన చెవులపిల్లి చెవులు రిక్కపొడిచింది.


50. పుట్టినా చలనం లేనిది

51. ఏటిలో గుండ్రాళ్ళు ఎగిరెగిరి పడతాయి

52. ఎత్తుకుంటే ఏడుస్తుంది. క్రింద పెడితే ఊరుకుంటుంది











53. నరికితే కొమ్మ, చెక్కితే బొమ్మ, ఇంటి కొస్తే అమ్మ.


54. ఇంటి లోపల వేసిన గుమ్మడిపాదు దేశమంతా సాగుతుంది.


55. కిక్కిత్ కొక్కిత్ చెక్కిన కర్ర, కొక్కితాకు కోసిన కర్ర, రాముడు, భీముడు దిద్దిన కర్ర, రాజు ఇంటిలో మెలిగిన కర్ర

56. చెట్టు పేరు వీరమణి, చుట్టూతా పన్నెండు కొమ్మలు, రకరకాల పువ్వులు









57. కాల్చిన చక్కు త్రిప్పలేము


58. రాకు రాకు నా కొరకు, కాచి ఉన్నాడు నీ కొరకు

59. కాల్చిన కోడి కొమ్మకెక్కి క్రొవ్వింది.

60. మూడు గుర్రాల పైకి ఒక్కడే ఎక్కుతాడు










61. తిరివిరి కంట ఒక రెక్క ఒక డెక్క

62. ముప్ఫై రెండుమందిని పొడిచి, తానే బ్రద్దలై చస్తుంది.

63. మెడకు కడితే తిరుగుతుంది, విప్పితే పడుకుంటుంది

64. ఎర్రటి వాడికి, నల్లని జోడి










65. నాలుగు కాళ్ళ నటోకి, తోకలేని టోటోకి


66. మిద్దె మీద దీపం, మీకేగానీ నాకు కన్పించదు


67. మా ఇంటి వెనుక గూనివాడు

68. పచ్చని పెట్టెలో విచ్చుకోనుండు, తెచ్చుకోబోతే గుచ్చుకుంటుంది.











69. కుయ్యని, మెయ్యని ఆవు కుంచెడు పాలిచ్చును

70. ఏడాకుల మాను ఎక్కలేను, దిగలేను.

71. మధ్యపొలంలో మటం వేసుకుంది

72. మేసేది కాసంత, కూసేది కొండంత











73. పగలంతా పడుకుంటుంది, సాయంత్రం అయితే లేస్తుంది.


74. చూస్తే చూస్తుంది, నవ్వితే నవ్వుతుంది, ఒక దెబ్బ కొడితే పగులుతుంది.

75. సముద్రంలో ఇల్లు, ఇంటి మీద పువ్వు

76. అడవంతా తిరిగి మూల కూర్చుంది









# పొడుపు కథల జవాబులు

1. ఉలవ చేను
2. అడ్డాకు
3. వర్షం
4. కందిరీగ
5. డొంకెన
6. గొడుగు
7. పీత
8. అరక
9. ఉప్పు
10. బ్రహ్మాజెముడు
11. అరటి గెల
12. పందుం పుల్ల
13. డోకి
14. జొన్నకంకి
15. ఉలవ చెట్టు
16. సొరె దుంప
17. గెడ్డ నీరు
18. ముక్కు దండె
19. సంత
20. బాణం (ఎంటి బద్ద)
21. జడలో పువ్వు
22. తిరగలి
23. గాలి
24. శీతాఫలం
25. చెప్పులు
26. పొయ్యి
27. గునపం
28. విస్తరాకు
29. కొబ్బరి కాయ
30. మిరపకాయ
31. పనసపండు
32. గుమ్మడి పొదు
33. వల
34. చుట్ట (చెవిపై చుట్ట)
35. తాటికాయలు
36. జడ
37. ఏనుగు
38. పెండెల వెదురు
39. దువ్వెన
40. పేలాలు
41. ముక్కు రంధ్రాలు
42. పుట్ట
43. దారి
44. చింతపండు, ఉల్లిపాయలు
45. ఎద్దుల బండి
46. గురివింద గింజలు
47. దీపం
48. మిరపకాయ
49. పశువుల రాట, కన్నె
50. గ్రుడ్డు
51. జొన్న అన్నం
52. డప్పు
53. గ్రామ దేవత
54. దారి
55. తుఫాను
56. సంత
57. కల్లం
58. చేపల గాలం (ఎర్ర)
59. తేనెపట్టు
60. పొయ్యి మీద కుండ
61. అడ్డకాయ
62. పందుంపుల్ల
63. నాగలి
64. జీడిపండు, పిక్క
65. మంచం
66. నుదుటి బొట్టు
67. నాగలి
68. మొగలి పువ్వు
69. జీలుగు చెట్టు
70. జొన్న చేను
71. జంతిక
72. తుపాకి
73. పశువులు కట్టే త్రాడు
74. అద్దం
75. దీపం
76. కత్తి



బాలమిత్ర

**Balamitra Model School**


Plot No. 22, Eenadu Layout,
Sagarnagar, Visakhapatnam – 530043
Tel: 91-891-2737653, Fax: 91-891-2737662